

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 9 మే 2024 పేజీలు 8


# స్వలాభాల కోసం... 'పార్టీలు జంప్'

- కత్తులు నూరుకున్న వారే కలిసిమెలిసి తిరుగుతున్న వైనం
- ఏం జరిగిన పనిచేయని పార్టీ పిరాయింపుల చట్టం

కంగ్టి మేజర్ న్యూస్ : స్వంతలాభాల రాజకీయ పార్టీల జెండాలను ఏ క్షణంలోనైనా పార్టీ కాండువాలు మార్చేస్తున్నారు. కత్తులు నూరుకున్న వారే కలిసిమెలిసి తిరుగుతున్నారు. గత పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ పార్టీ నుండి విజయం సాధించి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బి.బి పాటిల్ కొనసాగారు.

వివరాలు 2లో




# తూప్రాన్‌లో కెసిఆర్‌కు ఘనస్వాగతం



తూప్రాన్ మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల ప్రచార సభలో పాల్గొనడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం సాయంత్రం ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుండి తూప్రాన్ మీదుగా నర్సాపూర్ కు వెళుతుండగా తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో గ్ మికూడి టపాకాయలు కాల్చి ఘన స్వాగతం పలికారు. కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇచ్చారు. ప్రచార రథంలో నుండే కెసిఆర్ స్వాగతం పలికిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు చేతులెత్తి అభివాదం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు సత్తార్ రథం ఎక్కి కెసిఆర్ చేతికి దట్టి కట్టారు. కాంగ్ కేసఆర్ కు ఘన స్వాగతం పలికిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ పట్టణ కమిటీ అధ్యక్షుడు సతీష్ చారి మన్నె శీను, షేక్ బురాన్ , సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మాజీ యావపూర్ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపిటిసి సంతోష్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నేడు జరగబోయే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దేవా దయ శాఖమంత్రి కొండా సురేఖ అన్నారు. నర్సాపూర్ లో నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ రేపు నర్సాపూర్ వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు మధ్యాహ్నం 3 గంటల వరకు సభ స్థలానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా అంటే రాహుల్ గాంధీకి ఎంతో గౌరవమని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా గెలిచి ప్రధాని మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం బిసి బిడ్డ నీలం మధును ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంచినందున ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధును భారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కేరళ ఎంపీ కే సురేష్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నా ఊపిరి ఉన్నంతకాలం... సిద్దిపేట కోసం పని చేస్తా..!

- ఫేక్ ప్రచారాలు చేయడంలో బీజేపీ అభ్యర్థి దిట్టా.
- సిద్దిపేట అభివృద్ధి కోసం వెంకట్రాం రెడ్డి నిత్యం పని చేస్తాడు.
- బీజేపీ అభ్యర్థి దుబ్బాక లో ఏమి చేయలేదు.
- పది మందిని ఒప్పించే శక్తి మీ దగ్గర ఉంది.
- గ్యారనీటీలను ఎగ్గొట్టడానికే కాంగ్రెస్ డ్రామా లాడుతుంది.
- దివాలా తీసింది అంటూ చెప్పడంతోనే పెట్టుబడులు రావడం లేదు.

ఎమ్మెల్యే హరీష్ రావు



వివరాలు 2లో

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని గజ్వేల్ సమీకృత కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన గజ్వేల్ నియోజకవర్గ స్థాయి ఓటరు పెసిలిటేషన్ కేంద్రంలో సోమవారం రోజున పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన యొక్క ఓటు హక్కును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మను చౌదరి వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలో గల శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో గల తన ఓటు ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా గజ్వేల్ ఐఒసి లో వినియోగించుకున్నారు. అనంతరం ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఓటరు పెసిలిటెషన్ సెంటర్ లో అన్ని సదుపాయాలను సమకుర్చీ ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు ఉన్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట గజ్వేల్ ఏఆర్ఓ బన్సీలాల్ ఉన్నారు.

# స్వలాభాల కోసం... 'పార్టీలు జంప్'


మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ రాష్టంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో లేకుండా తన వ్యాపారాలు చేసుకుంటూ బిజీగా ఉండిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో జహీరాబాద్ ఎంపి. బి.బి పాటిల్ స్వంతలాభం కోసం కత్తులు నూరుకున్న నాయకులే ఇప్పుడు కలిసిమెలిసి బీజేపీ పార్టీ కాండువ కప్పుకొని తిరుగుతున్నారు. తన దైన శైలిలో స్వంత వ్యాపారం చేసుకుంటున్న బి బి పాటిల్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జహీరాబాద్ పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేయించి తన గెలుపుకు ఎంతో కృషి చేశారు. ఏ పార్టీ అయితే అధికారంలో ఉంటే అ పార్టీలోనే రాజకీయ నాయకులు అందరు ఉంటారు. ఆ నాయకులే అన్ని పార్టీలలో ఉంటారు. ఎందుకంటే ప్రజలు ఏం చేసిన నమ్మితారు. ఏం చేప్పిన వింటారు. అని రాజకీయ నాయకుల మాట. తెలంగాణ రాష్ట ఉద్యమ సమయంలో బి బి పాటిల్ ఎవరో తెలంగాణ రాష్ట ప్రజలకు తెలియదుగాని, మాజీ సీఎం కేసీఆర్ జహీరాబాద్ ఎంపి టికెట్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరఫున 2009లో సురేష్ కుమార్ షేట్కర్ ఎంపిగా పోటి చేసి విజయం సాధించారు. 2014లో తిరిగి మల్లి ఎంపిగా పోటి చేసిన సురేష్ కుమార్ షేట్కర్ ఓటమి చెందారు. ప్రజా సేవకే మా జీవితాలు అంకితమని చెప్పుకుంటున్న రాజకీయ నాయకులు ప్రజలను మోసం చేయడం తప్పా.మరో దారి లేదని చేప్పవచ్చు. బిబి పాటిల్ ఎంపిగా గెలిచినప్పుడే ప్రజలు గుర్తుకు రాలేదా. ఎన్నికలు అయిపోయినంక ఎవరు ఏడ ఉంటారో.. వారికే తేలియాలి..?

# నా ఊపిరి ఉన్నంతకాలం... సిద్దిపేట కోసం పని చేస్తా..!

మొదటిపేజీ తరువాయి...

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో బిఆర్ఎస్ కు మద్దతూ గా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్ లో నడుస్తుందని అన్నారు.అద్భుతమైన రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యే మార్పు వచ్చిందనీ తెలిపారు. కరెంట్ విషయంలో, కళ్యాణ లక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రులలో మార్పు వచ్చిందన్నారు.కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చాడు. కానీ ఈ ప్రభుత్వంలో ఇంకా రైతుబంధు రాలేదు.. ఇదేనా మార్పు అంటూ వ్యంగ్యంగా అన్నారు.రిజర్వేషన్ లు, మతం పేరిట బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నారనీటూ మండి పడ్డారు.బీజేపీ పార్టీ కార్పోరేట్ లకు మాఫీ చేస్తది, కానీ కర్షకులకు ఏమీ చేయలేదన్నారు. కేసీఆర్ పై బురద చల్లే నెపంతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చూయించారన్నారు.ఆరు గ్యారంటీలను ఎగబెట్టాలనే డ్రామా తో దివాళా తీసింది అని చెప్పడంతో పెట్టుబడులు రావడం లేదనీ, అందుకే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. పది మందిని ఒప్పించే శక్తి మీకుందనీ అన్నారు. మన మీద ప్రేమతో సిద్దిపేట కు రావడం లేదు.. మనల్ని దెబ్బ తీసేందుకే వస్తున్నారనీ ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి దుబ్బాక లో ఏమీ చేయలేదన్నారు. వెంకట్రామ్ రెడ్డి గెలుపు హరీశ్ రావు గెలుపు అన్నారు.సిద్దిపేట అభివృద్ధి కోసం వెంకట్రామ్ రెడ్డి నిత్యం పని చేస్తాడని అన్నారు. నా ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట కోసం పని చేస్తా నని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మీద కోపంతోని బీజేపీ పార్టీ కి ఓటు వేస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టే నని సూచించారు.ఫేక్ ప్రచారాలు చేయడం లో బీజేపీ అభ్యర్థి దిట్ట అని అన్నారు . అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనది

- బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.
- చట్టం ముందు అందరూ సమానులే
- ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవు.
- జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి ఐ.పి.ఎస్.




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం నాడు మెదక్ జిల్లా ఎస్.పి డా. బి.బాలస్వామి ఐ.పి.ఎస్. లోక్ సభ ఎన్నికల నేపద్యంలో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డా. .బి.బాలస్వామి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ..... ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని, ఎవరైనా వ్యతిరేఖ చర్యలకు పాల్పడితే పోలీస్ పరంగా చాల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానమే. ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవన్నారు. అలాగే భారత ఎలక్షన్ కమిషన్ చే జారీ చేయబడిన నియమాల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, ఈ నియమావళి ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లేదా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించే వారిని గుర్తించి వెంటనే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు కార్యకర్తలు భారత ఎలక్షన్ కమిషన్ నియమాల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. పోలింగ్ రోజు మాత్రమే అప్రమత్తంగా ఉండడం కాకుండా, ప్రిపోలింగ్ లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.అలాగే పోలీస్ సిబ్బంది చేయాల్సిన మరియు చేయకూడని పనులను గురించి తెలియజేయడం జరిగింది ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సి ఉంటుందని ఎన్నికల ప్రచారం శాంతియుతంగా న్యాయబద్ధంగా జరిగేటట్లు హింసాత్మక సంఘటనలు జరగకుండా చూడాల్సిన అనితర బాధ్యత పోలీసు శాఖ పై ఉంటుందని జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని అన్నారు ం. పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలని అన్నారు. నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎంసిసి వాయిలేషన్ కేసులు నమోదు చేయాలని అన్నారు. అలాగే డ్యూటీకి సక్రమమైన యూనిఫాంలో సరైన సమయంలో రావాలని అందరితో మర్యాదగా ప్రవర్తించాలని, ఎన్నికలు సాధారణంగా ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటలకు జరుగుతాయని కానీ ఈసారి సాయంత్రం 06:00 గంటల వరకు ఉంటుందని ఈ విషయాన్ని గమనించాలని కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున ఓటర్ లు రావడం జరుగుతుంది. పోలీస్ వారు కూడా అంతకు ముందు రోజే ఎన్నికలు జరగబోతున్న ప్రాంతానికి చేరుకోవాలి ఆ ప్రాంత వాతావరణాలను ముందుగానే గమనించి అసాంఘిక సంఘటనలు జరిగే సూచనలు ఉంటే వెంటనే తమ పై అధికారులకు ముందుగానే తెలిజెయాలి సంబందిత పై అధికారుల ఫోన్ నంబర్లు తమ వద్ద ఉండాలని ఎన్నికల రోజున తన డ్యూటీ పాస్పోర్ట్ ద్వారా ఇవ్వబడిన విధుల్ని సరిగా అర్థం చేసుకుని వాటిని మాత్రమే అనుసరించాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ .ఎస్.మహేందర్ , మెదక్ డి.ఎస్.పి.డా..రాజేష్ , తూప్రాన్ డి.ఎస్.పి.శ్రీ.వెంకట్ రెడ్డి , ఏ.ఆర్.డి.ఎస్.పి. రంగా నాయక్ ,డి.సి.ఆర్.బి సిఐ ..మధుసూదన్ గౌడ్ ,ఎస్.బి సిఐ సందీప్ రెడ్డి , యం.టి.అర్.ఐ .నాగేశ్వర్ రావ్ , జిల్లా సి.ఐ లు,ఎస్.ఐ. లు సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయం

-ఎంపీ అభ్యర్థి నీల మధు ప్రచారం
-స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
-కార్నర్ మీటింగ్లో ముక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండల పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో నిర్వహించి కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో భాగంగా ముక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని ఆరవ గ్యారెంటీ రైతు రుణమాఫీ ఆగస్టు 15వ తారీకు లోపల చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపల మహిళలకు ఫ్రీ బస్సు 500కు గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు తదితర హామీలను అమలు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పనిచేస్తుందని మరోసారి నిరూపించుకున్నామని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఒక భూ బకాసురుడు అని రైతుల పట్ల ఆయనకు ఉన్న చిన్న చూపు పలు సందర్భాల్లో బయటపడిందని రైతుల భూములు నిర్దాక్షిణ్యంగా గుంజుకొని అరకురా పరిహారాలు ఇచ్చి బెదిరింపులకు గురిచేసి రైతుల ఆత్మహత్యలకు కారనమైన వ్యక్తి అని అలాంటి వ్యక్తికి ఓటు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు, కల్లబొల్లి మాటలు చెప్పుతూ 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరమని ఆయన ప్రస్తుతం ఎమ్మెల్సీగా పదవిలో ఉన్నారని ఆయన ఇచ్చిన హామీలు ఇప్పుడు కూడా నెరవేర్చవచ్చని అన్నారు. మరో మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కావున ప్రజలకు ఎలాంటి పని జరగాలన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో రక్త అవయవ దానములు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి




రామాయంపేట మేజర్ న్యూస్ : ఆపద సమయం లో రక్త,అవయదానములు, అవసరమున్న వారికి ప్రాణదానములని,నేడు ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సంస్థ వీటిపై అవగహన కల్పించి,విస్తృత సేవలు అందిస్తున్నాయని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ స్థాపకుడు శ్రీ జీన్ హెన్రీ డొనంట్ జన్మదినోత్సవం పురస్కరించుకొని అక్కన్నపేట్,ఝాన్సీ లింగపూర్ గ్రామపంచాయతిలలో, మెడిసిటీ హాస్పిటల్ ,మేడ్చల్ వారి ఆధ్వర్యంలో



డాక్టర్ల బృందం,ఆరోగ్య శిబిరములను నిర్వహిచి,ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగింది.రెడ్ క్రాస్,మెదక్ శాఖ నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులను పురస్కరించుకొని,జీన్ హెన్రీ డూనంట్ గారి సేవలను గుర్తు చేసుకొని, జన్మదినం సందర్భముగా ఘనంగా నివాళులను అర్పించారు... ఈ ఆరోగ్య శిబిరంలో అక్కన్నపేట్ లో 160 రోగులను పరీక్షించి, ,ఝాన్సీ లింగపూర్ లో 124 మందిని పరీక్షించి,ఉచితముగా మందులను పంపినిచేసిందని,వివిధ ఆపరేషన్స్ కి ఎంపిక చేయబడిన వారికి మెడిసిటీ,మేడ్చల్ ఆసుపత్రి కి 14 న రవాణా చేసి వివిధ ఓపెరషన్ల ను నిర్వహిస్తామని బాద్యులు సంజయ్,కుమారస్వామిలు తెలిపారు... అలాగే రెడ్ క్రాస్ చైర్మన్ తో సహా మేనేజ్మెంట్ సభ్యులు వైద్య శిబిరములను పర్యవేక్షించారు... ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ సభ్యులు పి.లక్ష్మణ్ యాదవ్,వి.దామోదర్ రావు,దేమే యాదగిరి,డి.జి.శ్రీనివాస శర్మ,టి.సుభాష్ చంద్ర బోస్,వంగరి కైలాసం, మద్దెల సత్యనారాయణ,మద్దెల రమేష్, డా.గోవింద్,హన్మకొండ శ్రీకాంత్ శర్మ,బి.లక్ష్మి నర్సయ్య,దారం రమేష్,రాములు సార్,కరణం రవి గణేష్ కుమార్, వి సతీష్ రావు లు,వేణు,గ్రామ పెద్దలు మనేగాళ్ల రామకిష్టయ్య, జంగం సిద్దిరాములు,ప్రబాకర్ పోలిస్ దేవేందర్ ,వార్డు సభ్యులు,గ్రామప్రజలు పాల్గొని వైద్య శిబిరములను విజయవంతం చేశారు..

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ నాయకులు





నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో మంగళవారం బుధవారం జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అలాగే జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ నీ గెలిపిస్తే నారాయణఖేడ్ ను గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటామని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సురేష్ షట్కర్ నీ గెలిపించాలని తెలిపారు అలాగే ఉపాధి కి వెళ్లిన కూలీల దగ్గరికి వెళ్లి ఉపాధి చేస్తూ ఓటును కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్ కే వేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్ నర్సింలు చరణ్ గౌడ్ సుదర్శన్ శ్రీను నాయక్ సాయి చరణ్ కృష్ణ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిజెపి కార్యకర్తలు నాయకులు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో మంగళవారం బుధవారం జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిజెపి కార్యకర్తలు నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దతుగా నరేంద్ర మోడీని గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిజెపి కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో నిరుడి రాజు శివ చిన్న రమేష్ కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



బెజ్జంకి,సూర్య న్యూస్: మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం కాంగ్రెస్ నాయకులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందజేశారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి చెన్నారెడ్డి,గ్రామ శాఖాధ్యక్షుడు తిరుపతి,మాజీ సర్పంచ్ దేవదాస్,భూమయ్య, సమీకృత్,మల్లేష్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బిఆర్ఎస్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్ పి వెంకట్రామిరెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా కలిసి ప్రతి ఇల్లు తిరుగుతూ కేసీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ప్రభుత్వం వచ్చక జరుగుతున్నటువంటి నష్టాలను కూడా గుర్తు చేస్తూ ప్రశ్నించే గొంతుగా పార్లమెంటుకు వెంకట్రామిరెడ్డిని పంపించాలని ప్రతి ఒక్క ఓటర్ ని కోరడం జరుగుతుంది 13 తేదీ నాడు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేష్, మద్దికుంట శేఖర్, గడ్డమీది నరేష్ గౌడ్, సోలాపురం శంకర్, దుర్గంబోయిని నరేష్, ఆత్మకూర్ నవీన్, కొత్తగొల్ల మల్లేశం, దండే నవీన్, అల్లిపురం కమలహాసన్, చిరంజీవి ప్రభాకర్, జంజిరాల నరేష్ , వంజరి రాజు, బ్యాగారి అడివయ, తదితరులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని... మర్యాదపూర్వకంగా కలిసిన సిపి అను రాద



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : డిస్టిక్ ప్రిన్సిపల్ – సెషన్స్ జడ్జ్ (జిల్లా ప్రధాన న్యాయమూర్తి) సాయి రమదేవి ని పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు పెండింగ్ ఉన్న గ్రేవ్ ట్రయల్ కేసుల గురించి చర్చించుకున్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

- ప్రజలు నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలి.
- ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తో కలిసి అన్ని ఏర్పాట్లు పూర్తి.





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు (ఎస్ఎస్బి) సశాస్త్ర సీమ బల్, (సీఏపీఎఫ్) సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ కమాండెంట్ అసిస్టెంట్ కమాండెంట్ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ కార్యాలయంలో పటిష్టమైన బందోబస్తు ఫ్లాగ్ మార్చ్, వెహికల్ చెకింగ్ తదితర అంశాల గురించి పోలీస్ కమిషనర్ అనురాధ బుధవారం రోజున దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఉన్న భౌగోళిక పరిస్థితుల గురించి లోక్ సభ ఎన్నికల సందర్భంగా క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్టాటికల్ బందోబస్తు తదితర అంశాల గురించి తెలియపరిచారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాలు తనిఖీ చేసేటప్పుడు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు సిబ్బందికి మంచి అకామిడేషన్ ఏర్పాటు చేయాలని ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, ఎస్ఎస్బి కమాండెంట్ ఆశీమ్ ఉపాధ్యాయ, అసిస్టెంట్ కమాండెన్స్ రాజేష్ కుమార్, నీరజ్ కుమార్, అతుల్ కుమార్, సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఆర్కే యాదవ్, ఇన్స్పెక్టర్ వెంకటరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లేగ దూడపై హైనా దాడి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలో ని కూటిగల్ గ్రామంలో ఓ లేగ దూడపై మంగళవారం రాత్రి హైనా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన జ్ఞానమైన శ్రీనివాస్ అనే రైతు వ్యవసాయ బావి వద్ద లేగ దూడపై హైనా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. కాగ ఇటీవల కాలంలో మద్దూర్ దూల్మిట్ట మండలాలలో నీ వివిధ గ్రామాల్లో హైనలు సంచరిస్తూ మూగజీవాలపై దాడి చేస్తుండడంతో రైతులు ఆందోళన కు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు మూగజీవాలపై హైనాలు దాడులు చేయకుండా చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో మంగళవారం కురిసిన వడగండ్ల నష్టపోయిన పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటలకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు చెవిటి మహేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు

**-వెంకట్రాంరెడ్డి ని మెదక్ ఎంపీగా గెలిపించాలి..**
**-జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రము**



మర్కుక్ మేజర్ న్యూస్: కాంగ్రెస్, బిజెపిల నాయకుల మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని మర్కు జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలను కలసి కారుకు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు ప్రజలకు మోసపూరిత హామీలు ఇస్తూ మోసం చేస్తున్నాయని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విన్పించడానికి వెంకట్రాంరెడ్డిని మెదక్ ఎంపిగా గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలే తప్ప కొత్త పథకాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ప్రతి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు రూ.12వేల సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేద న్నారు. కేసిఆర్ బస్సు యాత్ర ఫలితంగా ప్రభుత్వంలో చలనం వచ్చి చివరితడికి నీటిని విడుదల చేసిందని, అగష్టులో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ రాందాస్ గౌడ్,బాబు యాదవ్, ప్రభాకర్, ఎల్లయ్య, రాజు,పాండు, శ్రీనివాస్, గ్రామ భారస నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ రాకేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండలంలోని ధర్మారం, గాగిల్లాపూర్,మద్దూర్, గ్రామాలలో వరి పంటలను మామిడి తోటలను పరిశీలించడం జరిగిందన్నారు. వర్షానికి వరి మామిడి తోటలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం



మద్దూర్/మేజర్ న్యూస్ : నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ నీ గెలిపించాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ఆధ్వర్యంలో లద్నూర్,ధర్మారం గ్రామాల్లో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ హాజరై ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సమస్యల ఏజెండగా పనిచేసే వ్యక్తి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మండల కమిటీ సభ్యులు జక్కుల ఎల్లయ్య, గెల్ల కుమార్, నంద ఎల్లయ్య, మరాటి హనుమంతు, గుత్తి సిద్దులు, భాస్కర్,రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం మేఘ్యా నాయక్ తాండా రామ్ దాన్ తాండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మభ్యపెట్టి బలవంతంగా మంగళవారం బిజెపి నాయకురాలు కండువా కప్పగా జీర్ణించుకోలేని తండా వసూలు తిరిగి ఒక్క రోజునే బుధవారం టీఆర్ఎస్ సొంతగూటికి మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి సమక్షంలో కండువా కప్పించుకొని పార్టీలో చేరారు





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మా తండాలకు మహర్దశ వచ్చిందన్నారు మా తండలు గ్రామ పంచాయతీలు అయ్యాయి ఇంటింటికీ నీళ్ళు వచ్చాయి మురికి కాలువల నిర్మాణం సీసీ రోడ్లు నిర్మాణం కళ్యాణ లక్ష్మీ అయిన మన తండలోకి వచ్చి ఇచ్చారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ గంగారాం నిజాంపేట్ మాజీ సర్పంచ్ జగదీశ్వర చారీ తాండా వసూలు కిషన్ నాయక్ టికరాం శంకర నాయక్ కిషన్ రాజు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ప్రజలను చైతన్యం చేయాలి

- 150 కోట్ల పనులు నిలిపివేశారు.
- వెటర్నరీ కళాశాలను తరలించారు.
- సిద్దిపేట అంటే ఒక ప్రత్యేకత ఉంది.
- ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కు బుద్ధి చెప్పాలి.
- రాజకీయాల కోసం దేవుణ్ణి, దేశాన్ని వాడుతున్నారు.

## : ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్దిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్ : రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని శివాను భవనం లో ఆర్ ఏం పి, పీ ఏం పి లతో ఏర్పాటు చేసిన సమావేశనీ లో ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట అంటే ఒక ప్రత్యేకత ఉంది. గౌరవం ఉందన్నారు. 150 కోట్ల పనులు కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపి వేసిందంటూ మండిపడ్డారు. వెటర్నరీ కళాశాలను తరలించారనీ అన్నారు. సిద్దిపేట అభివృద్ధి చూసి కాంగ్రెస్, బీజేపీ ఓర్వలేదనీ దుయ్యబట్టారు.ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారో ఆలోచన చేయవలసిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కు బుద్ధి చెప్పాలనీ పిలుపు ఇచ్చారు.

మోడీ పదేండ్లు కాలంలో ఒక్క మంచి పని చేయలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరూ దొంగలే అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సెంటిమెంటును ముందట పెట్టి ఓట్ల లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.రిజర్వేషన్లు ఎక్కడికి పోవు. ముస్లిం అస్తులు పోవన్నారు. రాజకీయాల కోసం దేవుణ్ణి, దేశాన్ని వాడుతున్నారన్నారు. మన జీవితాలను క్యాలెండర్ బాగు చేయదు కదా... బీజేపీ అభ్యర్థి క్యాలెండర్లు పంచుతున్నారన్నారు. సిద్దిపేట లో మొన్న పవర్ హౌస్ కాలితే గంట లోపు వచ్చి సమస్యలు పరిష్కరించానని అన్నారు.అసెంబ్లీలో మీ కోసం బల్ల గుద్ది మాట్లాడితే ప్రభుత్వం గుండెల్లో వణుకు వచ్చిందన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు.బీజేపీ వల్ల ఆదాని, అంబానీ లాభం పడ్డారనీ ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న, అధికారం లో ఉన్న మీ కోసం పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ వల్ల అపాయం పొంచి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మీ కోసం పనిచేఇస్తుందన్నారు. ఇబ్బందులు కాకుండా చూసిన.. ఐదు నెలల్లో ఐదు వందల జైల్లో ఉన్నారనీ అన్నారు. ముందు ముందు అనేక ఇబ్బందులు తప్పవు.. ఆలోచన చేసి సిద్దిపేట గౌరవం కాపాడాలన్నారు. వెంకట్రామిరెడ్డి మంచి మనిషి.. పార్లమెంట్ లో విద్యావంతులు ఉంటే బాగుంటుందన్నారు.

# ఈ నెల 10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలట్ గడువు పొడిగింపు



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంటు ఎన్నికల వీధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడిగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా మరో రెండు రోజుల గడువు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. కొత్తగా పోస్టల్ బ్యాలెట్ ఓటు కొరకు నమోదు చేసుకొనడానికి వీలులేదని, నిర్ణీత సమయములో నమోదుచేసుకుని , పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోలేని వారికి ఈ అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని ఆమె తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించవచ్చుని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు , అత్యవసర విభాగ ఉద్యోగులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు తమ ఓటు హక్కును ఫెసిలిటేషన్ సెంటర్లో ప్రజాస్వామ్య బద్దంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గత వారం రోజులుగా ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు .

# సొంతగూటికి చేరుకున్న కార్యకర్తలు



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సిర్గపూర్ మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గత మంగళవారం జెడ్పీటీసి రాఘవరెడ్డి తో పాటు బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చిరినా విషయం తెలిసింది గతవారం బిజెపిలో చేరినవారు రాఘవరెడ్డి తప్ప మిగతా అందరూ తిరిగి బిఆర్ఎస్ సొంతగూటికి చేరుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా బీబీ పాటిల్ నీ కలిసి వద్దామని చెప్పి రాఘవరెడ్డి వరుసలో నిలబెట్టి బిజెపి కండువలు వేశారు అని అన్నారు మంగళవారం మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు భవిష్యత్తులో పార్టీ మారేది లేదని పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీ కే మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెంటే ఉంటామని ముక్కుమ్మడిగా తెలిపినారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్ సాయగౌడ్ యాదవరావు గ్రామ ఎంపీటీసీ రమేష్ మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి నాయకులు గూడూరి రమేష్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ఉప సర్పంచ్ సాంసన్ నాయకులు బాలయ్య పెద్ద హనుమంత్ రెడ్డి మీరు సాబ్ సంగయ్య జీవన్ రెడ్డి అబ్బు సాబ్ శ్రీశైలం మోహన్ రెడ్డి యువ నాయకులు ప్రసాద్ ముత్తు వంశీ చరణ్ ప్రవీణ్ బషీర్ రమేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమీషనర్ ను కలిసిన జిల్లా కలెక్టరు ఏం. మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ కమిషనర్ మరియు సుప్రీం కోర్టు మాజీ జడ్జి పినాక చంద్రఘోష్ ను జిల్లా పరిధిలోని హరిత మినర్వా హోటల్ లో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ ఏం.మనుచౌదరి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. రామగుండం నుండి హైదరాబాద్ కు రోడ్డు మార్గంలో వెళ్తున్న క్రమంలో సిద్దిపేట హరిత మినర్వా హోటల్ లో తేనీటి విందు స్వీకరించి కాసేపు విశ్రాంతి తీసుకోని హైదరాబాద్ కు వెళ్లారు. ఆయనను కలిసిన వారిలో పోలీస్ అడిషనల్ డిసిపి అడ్మిన్ మల్లారెడ్డి, నీటిపారుదల శాఖ ఈఎన్ సి హరిరాం తదితరులు ఉన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,పార్టీ అయా విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పలు పార్టీలను వీడి కాంగ్రెస్ లో చేరడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీకు మరియు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆమె అన్నారు. పార్టీలో చేరినవారు మాజీ కో ఆప్షన్ మేంబర్ కోర్మని మొగులయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఎనకతల రాములు మాజీ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు కోర్మని బసవలింగం చిరంజీవి శ్రీనివాస్ బేగరి రాజు బేగారి రోషన్ రమేష్ కల్లపల్లి రమేష్ బేగరి నిరంజన్ మేతరి సుధాకర్ ననిమిదొడ్డి గణేష్ వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వడ్ల బింబాద్రీ చారి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో సుమారు 500 మంది కాంగ్రెస్‌లో చేరిక

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం..
మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు..





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక రేణుక గార్డెన్ లో బుధవారం వివిధ గ్రామాల బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 500 మంది కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మూడు నెలలోనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని. ప్రతి కార్యకర్తను కదుపులో పెట్టి చూసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలలో కాదు చేతులలో పని చేసి చూపిస్తామన్నారు. మెదక్ లో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరవడానికి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెదక్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే గ్రామ గ్రామానికి సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నోచుకోలేదని. అందుకే బిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అయిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేతి గుర్తుకు ఓటు వేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు,మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,పంజా మహేందర్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కొమ్మాట సత్యనారాయణ అమర సేనా రెడ్డి,చల్మెటి నరేందర్,ఆకుల బాలయ్య,మోహన్ రెడ్డి, భాజ రమేష్,రవీందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,తుమ్మల రమేష్,ఆకుల బాలయ్య, లింగం గౌడ్,వినోద్,లక్ష్మణ్ గౌడ్, కొమ్మాట బాబు, , లక్ష్మా గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,సూరా రాములు, గుమ్మలఅజయ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచు కోమ్మట సత్యనారాయణ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి మండలాల మాజీ సర్పంచ్ల పోరం అధ్యక్షుడు, కొమ్మాట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిన్న పైడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. మెదక్ యువ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్ రవీందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడుసుధాకర్, తీగల రాజేందర్ గౌడ్, నాగిరెడ్డి,జితేందర్, రాములు,విభూది గంగరాములు,కాశిరాం,పోచయ్య, వజ్జ కొమురయ్య, కనకయ్య, పరశురాములు, లక్ష్మణ్, ఏసు,ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికల పర్వం..



బెజ్జంకి,సూర్యన్యూస్: మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో బుధవారం దేవక్కపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు ఒంటెల సంపత్ రెడ్డి,మెండే రజిత, రైతుబంధు సమితి సభ్యులు మల్లారెడ్డి,వార్డు సభ్యులు తాడూరు వెంకటరెడ్డి,మెండే రాజు,భారతవ్వ,కనకయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే కవ్వంపల్లి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,నాయకులు పంజాల అజయ్,జంగిటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వలాభాల కోసం పార్టీలు జంప్

## కత్తులు నూరుకున్న వారే కలిసిమెలిసి తిరుగుతున్న వైనం
## ఏం జరిగిన పనిచేయని పార్టీ పిరాయింపుల చట్టం

కంగ్టి మేజర్ న్యూస్ : స్వంతలాభాల రాజకీయ పార్టీల జెండాలను ఏ క్షణంలోనైనా పార్టీ కాండువాలు మార్చేస్తున్నారు. కత్తులు నూరుకున్న వారే కలిసిమెలిసి తిరుగుతున్నారు. గత పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ పార్టీ నుండి విజయం సాధించి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బి.బి పాటిల్ కొనసాగారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో లేకుండా తన వ్యాపారాలు చేసుకుంటూ బిజీగా ఉండిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో జహీరాబాద్ ఎంపి. బి.బి పాటిల్ స్వంతలాభం కోసం కత్తులు నూరుకున్న నాయకులే ఇప్పుడు కలిసిమెలిసి బీజేపీ పార్టీ కాండువ కప్పుకొని తిరుగుతున్నారు. తన దైన శైలిలో స్వంత వ్యాపారం చేసుకుంటున్న బి బి పాటిల్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జహీరాబాద్ పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేయించి తన గెలుపుకు ఎంతో కృషి చేశారు. ఏ పార్టీ అయితే అధికారంలో ఉంటే ఆ పార్టీలోనే రాజకీయ నాయకులు అందరు ఉంటారు. ఆ నాయకులే అన్ని పార్టీలలో ఉంటారు. ఎందుకంటే ప్రజలు ఏం చేసిన నమ్ముతారు. ఏం చెప్పిన వింటారు. అని రాజకీయ నాయకుల మాట. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో బి బి పాటిల్ ఎవరో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియదుగాని, మాజీ సీఎం కేసీఆర్ జహీరాబాద్ ఎంపి టికెట్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున 2009లో సురేష్ కుమార్ షేట్కర్ ఎంపిగా పోటి చేసి విజయం సాధించారు. 2014లో తిరిగి మల్లి ఎంపిగా పోటి చేసిన సురేష్ కుమార్ షేట్కర్ ఓటమి చెందారు. ప్రజా సేవకే మా జీవితాలు అంకితమని చెప్పుకుంటున్న రాజకీయ నాయకులు ప్రజలను మోసం చేయడం తప్పా.మరో దారి లేదని చేప్పవచ్చు. బిబి పాటిల్ ఎంపిగా గెలిచినప్పుడే ప్రజలు గుర్తుకు రాలేదా. ఎన్నికలు అయిపోయినంక ఎవరు ఏడ ఉంటారో.. వారికే తేలియాలి..?

## ఎంసిఎంసి మీడియా సెంటర్ ను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకుడు, సమిర్ మాధవ్ కుర్కోటి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళి లో భాగంగా బుదవారం కలెక్టరు కార్యలయంలోని జి1 ఏర్పాటు చేసిన ఏం సి ఏం సి మీడియా సెంటర్ ను సాధారణ పరిశీలకులు పరిశీలించారు . జిల్లాలో చెక్ పోస్టుల వద్ద ఏర్పాటుచేసిన ,సి సి కెమెరాల రికార్డింగ్ పనితీరు ను పరిశీలించారు.సి-విజిల్ లో వచ్చిన పిర్యాదులు ,వాటి పరిష్కారాలు , ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ టి టీమ్ పనితీరు, మీడియాలో వచ్చే వార్తలు , పేడ్ న్యూస్ , పత్రికాప్రకటనలు ,ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ నియోజక వర్గం లో ఉన్న బ్యాంక్ అకౌంట్ సమాచారం , ఒకేసారి పెద్ద మొత్తం లో డబ్బు జమైన వారి అకౌంట్ సమాచారం, వాటి వివరాలు జీఎస్టి ఆకౌంట్ లా వివరాలు ,ఇప్పటివరకు సీజ్ అయినా డబ్బు,మద్యం ,నమోదు అయిన కేసుల వివరాలు , అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో నోడల్ అధికారులు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బలగాల కవాతు..



బెజ్జంకి,సూర్యన్యూస్: కేంద్ర ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రం,గుండారం గ్రామాలలో ఎస్సై కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు.సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యావంతులు ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్ పక్షాన నిలవాలి : సీఎం రేవంత్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశంలో ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడు కునేం దుకు మత సామరస్య పరిరక్షణ కొరకు విద్యా వంతులు- మేధావులు క్రియా శీల పాత్ర పోషించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయితీ రాజ్ ఎం ఏ కరీం,రిటైర్డ్ అధికారులు,స్వచ్ఛంద సంస్థల నాయకులు, న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన మహాత్మగాంధీతో పాటు దేశాన్ని ఆర్థిక రంగంలో ముందుకు నడిపించిన మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కొనసాగిన కాంగ్రెస్ ప్రధానులు దేశ ప్రగతికి, ప్రజలు సుభిక్షంగా ఉండడానికి ఎన్నో ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. దేశంలో సుపరిపాలన కొరకు సోనియాగాంధీ నేతృాఎత్వంలోని యూపీఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం తో పాటూ, లోక్ పాల్ చట్టం,పోక్సో చట్టం, గృాఎహ హింసా చట్టం,వయో వృాఎద్ధుల సంక్షేమ చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం , విద్యా హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించి, ప్రజల హక్కులను కాపాడారు. ప్రస్తుత పరిస్థితులలో పై చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. కావున సుపరిపాలన కొరకు, పై చట్టాలను రక్షించటానికి మేధావులు,విద్యావంతులు, , క్రియాశీలక పాత్ర పోషించి దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు, ఐదు న్యాయ సూత్రాలు దేశంలో అన్ని వర్గాల ప్రజల అభివృాఎద్ధి లక్ష్యంగా రాహుల్ గాంధీ ఈ పథకాలు రూపొందించారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు,కుల మతాలకతీతంగా తమ అమూల్యమైన ఓటు వేసి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పక్షాన నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి



కాప్రా,మేజర్ న్యూస్. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావులు కోరారు. మంగళవారం చర్లపల్లిలో నిర్వహించిన పారిశ్రామిక వేత్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే పారిశ్రామిక వేత్తల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్గీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సమాఖ్య అధ్యక్షులు గోవింద్ రెడ్డి, చైర్మన్ రోషిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పోరేటర్ బోంతు శ్రీదేవి, మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నాయకులు సీతారాంరెడ్డి,రాఘవరెడ్డి, ప్రసాద్,సురేందర్ రెడ్డి, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## తెలుగు కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల (సాయంత్రం) లో వివిధ తెలుగు కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 1965లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగు భాషా సాహిత్యాలలో పిడిసి( ప్రీ డిగ్రీ) కోర్సు, బిఎ లాంగ్వేజెస్ ,ఎంఏ లాంగ్వేజెస్ కోర్సులు నడుస్తున్నాయి. ఈ కోర్సులు చదివిన వారు తెలుగు పండితులుగా, కళాశాలలు ,విశ్వవిద్యాలయాల అధ్యాపకులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పీడీసీ కోర్సు కు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఏ లాంగ్వేజెస్ లో డిగ్రీ ఆన్లైన్ సిస్టం (ౖా) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఎమ్మే లాంగ్వేజెస్ కు అర్హులు. పూర్తి వివరాల కోసం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సిల్మా నాయక్ ( 941 0 8 51 1 4/ 9 0 3 2 8 1 2 9 7 1) నెంబర్లకు ఫోన్ లో సంప్రదించవచ్చునని కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు



### రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్, ప్రొ. నునుమాస స్వామి ప్రకటన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం పెన్షన్లను, ఇంటి స్థలాలను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తెలంగాణ తొలి ఉద్యమకారులు ఓటు వేసి అండగా నిలుస్తారని తెలంగాణ పోరాట యోధుల సంఘం (టి యం డి ఎఫ్) నేతలు ప్రకటించారు. బుధవారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులు ఎల పాటి రామిరెడ్డి, బాల బోయిన సోమయ్య ,కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, చందుల కృాఎష్ణమూర్తి ,సి మురళీధర్లతో కలిసి సంఘం అధ్యక్షుడు , హైకోర్టు అడ్వకేట్ ,ప్రొ. నునుమాస స్వామి మాట్లాడారు.. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తొలి ఉద్యమకారులకు అన్యాయం చేశాడని ఆరోపించారు. తమకు న్యాయం చేయకపోగా నకిలీ ఉద్యమకారులను సృాఎష్టించి పదవులు ,అవార్డులు ఇచ్చి గౌరవించాడని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూడా తమను ఢిల్లీ చుట్టూ తిప్పుకొని చివరకు చేతులెత్తేసిందని తెలిపారు. దీంతో తాము 2018లో హైకోర్టులో పిటిషన్ వేసి 2023లో పెన్షన్ ఆర్డర్ సాధించామన్నారు. ఉత్తరాఖండ్, ఝార్ఖండ్ ప్రభుత్వాలు అక్కడి ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తున్నప్పటికీ, తెలంగాణ లో ఉద్యమకారులకు ఇవ్వకపోవడం అన్యాయమని కోర్టు వ్యాఖ్యానించిందని చెప్పారు. ఐదు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర సాధన సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న తొలి తరం పోరాట యోధుల్లో అమరులైన వారు, వికలాంగులు, బ్రతికున్న ఉద్యమకారులకు ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉందని వివరించారు. తాము ఈ విషయంపై నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలనలో తమనుండి దరఖాస్తులను స్వీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు పెన్షన్ తో పాటు ఇంటి స్థలాలు మంజూరు చేయబోతున్నామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తొలితరం ఉద్యమకారులు దాదాపుగా 16000 మంది ఉన్నామని పేర్కొన్నారు. కనుక తామంతా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను తమ ఓట్లతో, ప్రచారంతో గెలిపిస్తామని ప్రకటించారు.

## పోస్టల్ బ్యాలెట్స్‌లో బిజెపిదే హవా : కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల సైతం భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారు అన్నారు బిజెపి చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. బుధవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం స్థానిక సిర్వార్ యాదయ్య ప్లే గ్రౌండ్ లో వాకర్స్ తో కలిసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 95% మంది భారతీయ జనతా పార్టీకి ఓటు వేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వం మంచి స్కీంలను అందించిందని ఆయన గుర్తు చేశారు. ఇదే హవా మే 13న జరగనున్న పోలింగ్‌లోను స్పష్టమవుతుందని ఆయన చెప్పారు. ప్రత్యర్థి పార్టీలు నరేంద్ర మోడీ ముందు నిలవలేక పోతున్నాయని, అందుకని వ్యక్తిగత విమర్శలు తప్పుడు వీడియోలతో ప్రజలను కన్ ఫ్యూజ్ చేస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా ఆయనకు ఓటమి భయం తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేల శ్రీరాములు, బిజెపి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు : రాజస్థాన్ సీఎం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని సెలబ్రిటి కన్వెన్షన్, గగన్ పహాడ్ లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసి సమ్మేళన్' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజస్థాన్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని అభివృాఎద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలతో ఇవాళ దేశం సుభిక్షంగా ఉందని సీఎం భజన్ లాల్ శర్మ చెప్పారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలతో దేశం అభివృాఎద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.హైదరాబాద్ అభివృాఎద్ధిలో మీరంతా భాగస్వాములు.. కొండా హైదరాబాద్ అభివృాఎద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 'ప్రవాసి సమ్మేళన్'లో భాగంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం తరలి వచ్చిన రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృాఎతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలోనూ వారి పాత్ర ఉందన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవాళ గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు చీఫ్ విప్ నారాయణ్ లాల్ పంచారియా, రాజస్థాన్ లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ కు చెందిన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు దానం నాగేంద్ర ని గెలిపించాలి : మురళి గౌడ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీకృాఎష్ణ నగర్ లో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేసి సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, బిసి నాయకుడు ప్రజల నాయకుడు దానం నాగేంద్ర అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల తో ప్రజలు సంతోషంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు ఉచితబస్ వల్ల చాలా సంతోషంగా ఉన్నారని మురళి గౌడ్ కి మహిళలు తెలియజేశారు. ఇతర సంక్షేమ పథకాలు కూడా తమకు అందుతున్నాయని అన్నారు. కనుక సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి హాంధం మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే హామీ అందరి ప్రభుత్వం అలాగే మైనారిటీలకి అధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ అని అన్నారు. అలాగే ఇంకా రెండు, మూడు రోజుల్లో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో కలవబోతున్నారని ఈ పాదయాత్ర సందర్భంగా జి. మురళి గౌడ్ మీడియాకు తెలియజేశారు. కార్యక్రమంలో యూసఫ్ గూడా , జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుల, ఎండి హాంధం, చంద్ర మౌళి, వినోద్ కుమార్, కె.రమేష్, చీటీ బాబు, శ్రీనివాస్ గౌడ్, ఇంతియాజ్ అలీ, కనకదుర్గ ఇంకా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు పక్షాన

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నీలం మధు గెలుపుకై కృషి చేస్తున్న సంగారెడ్డి జిల్లా నాయకులు పీఎంర్ ఫౌండర్ పులిమామిడి రాజు మరియు కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట పట్టణంలోని వివిధ కాలనీలలో నీలం మధు అభ్యర్థి పక్షాన గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని, పేదలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువైన వంట గ్యాస్ ను కాంగ్రెస్ వచ్చాక 500 లకే అందిస్తున్నదని, అదేవిధంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని, నిరు పేదలకు ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల భీమా అందిస్తుందని, రైతులకు రైతు బంధు అందిస్తున్నదని, 200 యూనిట్లవరకు ఫ్రీ కరెంట్ అందిస్తున్నదని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకోవాలని, మన రాష్ట్రాన్ని కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో అప్పుల కుప్పగా చేశాడని, వీటన్నింటిని అధికమిస్తూ రేవంతన్న ప్రభుతాన్ని నడిపిస్తున్నాడని అందుకే మనమందరం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు వివరించడం జరిగింది. పులిమామిడి రాజు మాట్లాడుతూ నీలం మధు ఒక చిన్న స్థాయి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అని, పేదల కష్టాలు అర్థం చేసుకుంటాడని, ఆయన మనందరికి అందుబాటులో ఉంటాడని, అందుకే మనం నీలం మధును గెలిపించి పార్లమెంట్ కు పంపాల్సిన అవసరం ఎంతయిన ఉందని తెలియజేశారు. బ్యాలెట్ ఈవీఎం మిషన్ లో నీలం మధు 1వ నెంబర్ చేతి గుర్తుపై మీ యొక్క అమూల్య మైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరిని కోరడం జరిగింది. రానున్న చివరి రెండు రోజుల్లో బిఆర్ఎస్ వాళ్ళు ప్రజలను మభ్యపెట్టే అవకాశం ఉందని, ప్రజలు ఎలాంటి అవాంఛనాలకు గురికాకుండా, వాళ్ళు ఎన్ని డబ్బులు పంచిన చివరకు మీ ఓటును ఒక మంచి వ్యక్తి నీలం మధు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు వేయాలని మరీ మరీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు, వివధ కులసంఘాల నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

## : జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు.సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు.ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పడాల పల్లిలో బిఆర్ఎస్ కార్యకర్తల గడపగడపకు ప్రచారం

## ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మానుండా కృష్ణ జ్యోతి



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లిలో గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి వీరి నేతృత్వంలో మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మెదక్ కాంగ్రెస్ ఎంపీ. ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు మద్దతుగా ప్రచారాన్ని భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి నాయకులు మామిండ్ల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు శ్రమిస్తుందని వారు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదుంటిని అమలుపరిచి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని ఈ ఎంపీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని అర్థించారు. మరియు మేనిఫెస్టో ప్రకారము పనికి ఆహార పథకాన్ని అమలు చేస్తామని రైతులకు రుణమాఫీ ఎన్నికల తర్వాత చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, పల్లెర్ల రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, నాగరాజు గౌడ్, తాజా మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, మెట్టెల ఆంజనేయులు యాదవ్, రఘుపతి, జింక మల్లేష్, సర్గల నర్సింలు, ఉమర్, అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 13వ తేదీన పోలింగ్

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం .జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ పట్టణం హవేలీగన్ పూర్ మండలం తహసిల్దార్ నారాయణ, బి ఎల్ వో స్వాతి, సూపర్వైజర్ సంతోష్ కలెక్టర్ కు ఓటర్ సమాచార స్లిప్ ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటు హక్కు గురించి ప్రజలకు తమ సందేశాన్ని వినిపిస్తూ మెదక్ పట్టణం హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ పోలింగ్ కేంద్రం 211 లో తన ఓటు హక్కును నమోదు చేసుకున్నట్లు ఓటర్ స్లిప్ తీసుకోవడం జరిగిందని ఈనెల 13వ తేదీ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకుంటానని తెలియజేశారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కులం, మతం, జాతి, ప్రాంతం వంటి ప్రలోభాలకు గురవ్వకుండా స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఈ నెల 13 వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ప్రాముఖ్యత కలిగినదన్నారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు ఓటు పాముఖ్యతను గుర్తించి అర్హులైన అందరూ ఎన్నికల్లో ఓటు వేసేలా చైతన్యపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మే 13వ తేదీన ఎన్నికల సెలవు ఇంట్లో ఉండేందుకు కాదని, బయటకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు బియ్యం అందజేత

బెజ్జంకి, సూర్య న్యూస్: రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చిన్నకోడూరు మండలంలోని చర్ల అంకిరెడ్డిపల్లె లోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 25 కిలోల బియ్యం,పండ్లను అందజేశారు.ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పైల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శానగొండ శ్రవణ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,నాయకులు బోనాల ఐలయ్య,శ్రీనివాస్,ప్రశాంత్ సందీప్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# 10న బసవేశ్వరుడి జయంతి

అందోల్ మేజర్ న్యూస్ : ఈ నెల 10వ తేదీన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను జోగిపేటకు వీరశైవ లింగాయాత్ సభ్యులు ఆహ్వానించారు. బుధవారం సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ బస్వవేశ్వరుడి జయంతి వేడుకలకు హజరవుతున్నట్లు వీరశైవ లింగాయత్ సభ్యులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సత్యపత్ర్, రమేశ్ అప్ప, రవి, జగదీశ్వర్, శ్రీనివాస్, చంద్రశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# మహంకాళి దేవాలయంలో చోరీ



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో గల శ్రీ మహంకాళి అమ్మవారి గుడి యొక్క తాళం పగులగొట్టి ఈ నెల 7 నాడు రాత్రి ఎవరో గుర్తుతెలియని దొంగలు అమ్మవారి రెండు బంగారు ముక్కుపుడకలు సుమారు మూడున్నర గ్రాములు మరియు అర్ధతులం వెండి కాళ్ల మెట్టెలు మరియు నగదు వెయ్యి రూపాయలు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకొని పోయినారని అదే గ్రామానికి చెందిన తీపి రెడ్డి దుర్గారెడ్డి బుధవారం రోజున పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్సై పరశురాములు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.